గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, జనవరి 25 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంటతండాలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ రేణుకతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అంతకుముందు మండలంలోని గుండేడ్‌లో ఆరోగ్య ఉపకేంద్రం, పల్లెప్రకృతి వనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు రేణుక, నర్సంహారెడ్డి, ఉపసర్పంచ్ శంకర్, ఎంపీటీసీ స్నేహలత, టీపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ దత్తాత్రేయ, శంకర్‌నాయక్ ఉన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మాడల్‌పేపర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాజీద్‌హుస్సేన్

జడ్చర్ల టౌన్, జనవరి 25 : విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్‌హుస్సేన్ అన్నారు. జడ్చర్లలోని జీనత్ ఫంక్షన్‌హాల్‌లో ఎంఐఎం ఆధ్వర్యంలో గురువారం పదోతరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ ఎస్ఎస్సీ మాడల్ పేపర్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం యునైటెడ్ జిల్లా కోఆర్డినేటర్ జాబేబిన్ సయ్యద్ అల్‌జాబిరి, జిల్లా అధ్యక్షుడు హాది, నియోజకవర్గ అధ్యక్షుడు జాకీర్‌అలీ పాల్గొన్నారు.

బోధన సామగ్రి పంపిణీ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 25 : ఎంఐఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక అల్మాస్ ఫంక్షన్‌లో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఉర్దూ మీడియం విద్యార్థులకు నాంపల్లి ఎమ్మెల్యే మజీద్‌హుస్సేన్ బోధన సమగ్రి పంపిణీ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), జనవరి 25 : మండలంలోని ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన రాఘవరెడ్డి(72) అనారోగ్యంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముత్యాలంపల్లికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని రాచాల గ్రామానికి చెందిన ఐబీ డీఈఈ గోపాలచారి తండ్రి అవుసుల కృష్ణయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, టీఆర్ఎస్ నాయకుడు వెంకట్రామరావు తల్లి ఇటీవల మృతి చెందడంతో ఇద్దరి కుటుంబ సభ్యులను ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా పొన్నకల్ గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గంగిరెడ్డి, రాజుగౌడ్, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Amisthapur Village కి చెందిన Annasetty Anjaneyulu S/o Gopal Annasetty, age 35 years, Occ: Agriculture, R/o H.No. 2-62/2, Amisthapur Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house open plot No.20, total extent 146.66 Sq.yards, in Sy.no.252/A/2/1, 252/A/1/3, 252/A/1/2, 252/A/2/2, situated at Amisthapur Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** 30 ft. Road, **West:** Plot No.25, **North:** Plot No.21, **South:** Plot No.19

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Makthal Village కి చెందిన Gollapally Narsimulu S/o Jambanna, aged 48 years, Occ: Business, R/o Makthal Village & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower.** Gollapally Narsamma W/o Jambanna, aged 79 years, Occ: House Wife, R/o Makthal Village & Mandal, Narayanpet Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house open plot No.176, total extent 200 Sq.Yards, in Sy.No.119 situated at New Shabari Nagar, Makthal Village & Mandal, Narayanpet Dist. **Bounded by: East:** Plot No.175, **West:** Plot No.177, **North:** 20 ft. Road, **South:** Plot No.168.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Mohammed Abdul Quayum S/o Mohd. Abdul Azeez, aged 51 years, Occ: Business, R/o H.No.1-10-148/B, near Urdu Medical School, Newtown street, Mahabubnagar, **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house No.1-6-83/B, vide part of plot No.10/3 extent 157.36 sq.yards (131.62 Sq.meters) ward No.14 block No.7 in Sy.No.98 situated within the limits of Christianpally, Mahabubnagar Municipality **Bounded by: East:** remaining part of plot No.10/3, **West:** 18 ft. road, **North:** remaining part of plot No.10/3, **South:** 15 ft. road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Peddarevally Village కి చెందిన Pathlavath Roja W/o Pathlavath Pandu, aged 26 years, Occ: House hold R/o H.No.4-403, Bodya Naik thanda, Thirumalagiri, Peddarevally Village, Balanagar Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Part of plot No.34, extent 100 Sq.yards (83.6 Sq.meters) in Sy.No.299/AA, DTCP approval No.TLP No.186/2015/HRO/H1 situated within the limits of Balanagar Village & Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Remaining part of Plot No.34, **West:** 33 ft. road **North:** Plot No.33, **South:** Plot No.35

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

APGVB లీజు / అద్దెకు ఆవరణ కావలెను

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు స్పష్టమైన విజబిలిటీ మరియు తగిన పార్కింగ్ సదుపాయంతో బాగా నిర్మించబడి, స్వాధీనానికి సిద్ధంగా ఉన్న వాణిజ్య ఆవరణ కనీసం 10 నుండి 20 సంవత్సరాల లీజు వ్యవధికి లీజు / అద్దె ప్రాతిపదికన కావలెను.

తరలించబడనున్న ప్రస్తుత ఆవరణ	ఆవరణ కావల్సిన ప్రదేశం	అంతస్తు	కార్పెట్ ఏరియా
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, దేవరకద్ర శాఖ, H.No.3-127, Raichur Road, దేవరకద్ర విలేజ్ & మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. 501204.	దేవరకద్ర మండల కేంద్ర	గ్రౌండ్ ఫ్లోర్	1500 చ.అ. (+/- 10%)

తదుపరి వివరాలకు ఉ.10-00 గం॥ నుండి సా.5-00గం॥ల వరకు మా శాఖను సంప్రదించండి. లేదా devarkadra7175@apgvbank.in, rmmahabubnagar@apgvbank.in వద్ద మమ్ములను సంప్రదించండి. ఫోన్ : 9490157348, 9440903940

" దళారులు / మధ్యవర్తులకు అనుమతి లేదు"

వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించుటకు మున్సిపల్ కార్పొరేషన్ / స్థానిక అథారిటీ నుండి ప్రతిపాదిత ఆవరణ అనుమతి పొంది ఉండవలెను. ఆవరణ తగిన విద్యుత్ లోడ్ కలిగి ఉండవలెను మరియు బ్యాంక్ అవసరాలు మరియు నిర్దేశాల ప్రకారం ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయవలెను. ఏ కారణం తెలుపకనే ఏదేని ఆఫరును రద్దుచేయు / తిరస్కరించు హక్కు బ్యాంక్ కలిగి ఉంది. బ్రోకరేజ్ చెల్లించబడదు. అసంపూర్తి మరియు ఆలస్యంగా అందిన ప్రతిపాదనలు పరిశీలించబడవు.

ఇట్లు /- శాఖాధికారి, దేవరకద్ర శాఖ

బాదేపల్లిలో ప్రశాంతంగా క్రయవిక్రయాలు

- రీ టెండర్‌కు ముందే అమ్ముకున్న వేరుశనగ రైతులు
- మార్కెట్ యార్డును సందర్శించిన డీఎంవో బాలమణి

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రీటెండర్‌కు ముందే వేరుశనగ తూకాలు వేయిస్తున్న రైతులు

జడ్చర్ల, జనవరి 25 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం వేరుశనగకు ధరలు తక్కువగా వేశారంటూ రైతులు ఆందోళనకు దిగిన అంశం తెలిసిందే. అయితే ధరలు తక్కువగా వచ్చాయని, ధరలు పెంచితేగాని తమ సరుకును ఇవ్వమని రైతులు బుధవారం అధికారులకు తెలుపడంతో వారు వేరుశనగకు గురువారం రీ టెండర్ వేస్తామని చెప్పి రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ధర్నాను విరమించారు. అయితే బుధవారం అధిక ధరల కోసం ఆందోళనకు దిగిన రైతులు గురువారం రీ టెండర్ వేయక ముందే వేరుశనగకు బుధవారం వ్యాపారులు వేసిన ధరలకు అమ్ముకొన్నారు. అయితే ట్రేడర్లు మాత్రం గురువారం వచ్చిన సరుకుతోపాటు ఎవరైతే బుధవారం ధరలకు అమ్ముకోకుండా ఉన్న రైతులకు సంబంధించిన సరుకులకు రీ టెండర్లు వేశారు. అయితే కొద్ది మంది మాత్రమే రీ టెండర్ వేయించుకొన్నారు. గురువారం ఉదయం జిల్లా మార్కెటింగ్ అధికారిణి బాలమణి బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వచ్చిన వేరుశనగను పరిశీలించారు. అదేవిధంగా రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంవో మాట్లాడుతూ బుధవారం వేరుశనగకు తక్కువగా ధరలు వచ్చాయని రైతులు ఆందోళన చేసిన క్రమంలో గురువారం రీ టెండర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్స్‌ఫోర్టు లేనందున మార్కెట్‌ను బట్టి వ్యాపారులు ధరలు నిర్ణయించడం జరుగుతుందని, అదేవిధంగా ఆయిల్ కంటెంట్‌ను బట్టికూడా ధరలను వేయడం జరుగుతుందన్నారు. అయితే చాలా మంది రైతులు ఆరబెట్టకుండా వేరుశనగను మార్కెట్‌కు తీసుకురావడం వలన ధరలు తగ్గేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు బాగా ఆరబెట్టి చెత్తాచెదారం లేకుండా తీసుకువస్తే మంచి ధరలు లభిస్తాయని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ అధికారులు ఇక్కడ పనిచేయడం జరుగుతుందన్నారు. జడ్చర్లలో ఇన్‌చార్జి కార్యదర్శి ఉన్నందున అతను రెండు మార్కెట్లను చూడటం వలన రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రెగ్యులర్ అధికారిని నియమించాలని చెప్పగా పైఅధికారులకు తెలిపి రెగ్యులర్ కార్యదర్శిని నియమించేందుకు చర్య లు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

వేరుశనగకు తగ్గిన ధరలు

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగకు ధరలు తగ్గాయి. బుధవారం కంటే దాదాపు రూ.80 తగ్గాయి. బుధవారం మార్కెట్‌లో వేరుశనగకు అత్యధికంగా క్వింటా రూ.7,155ధర పలుకగా గురువారం క్వింటా రూ.7,079 ధర వచ్చింది. గురువారం మార్కెట్‌కు వేరుశనగ, కందులు, ధాన్యం, మొక్కజొన్న, బొబ్బర్లు అమ్మకానికి వచ్చాయి. మార్కెట్‌కు 2,860 క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.7,079, కనిష్ఠంగా రూ.4,929, మధ్యస్తంగా రూ.6,385 ధర పలికింది. అదే విధంగా కందులు క్వింటాకు గరిష్ఠంగా రూ.9,789, కనిష్ఠంగా రూ.9,509, మధ్యస్తంగా రూ.9,6 99 ధర లభించింది. ఆర్ఎన్ఆర్ రకం ధాన్యానికి గరిష్ఠంగా రూ.3, 131, బొబ్బర్లు క్వింటాకు గరిష్ఠంగా రూ.6,789, మొక్కజొన్న క్వింటా గరిష్ఠంగా రూ.2,334ధర పలికినట్లు అధికారులు వెల్లడించారు.

సీఎంతో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి

సీఎంను కలిసిన వంశీచందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 25 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లో గురువారం కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి భేటీ అయ్యారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి, సాగునీరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, వైద్యం అంశాలపై చర్చించారు.

ప్రశ్నిస్తే విద్యార్థులపై దాడులు చేస్తారా?

- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన ఏబీవీపీ నాయకులు

ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

జడ్చర్ల టౌన్, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 55ను రద్దు చేసి అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను కాపాడాలని నిరసన తెలిపిన విద్యార్థులపై దాడులు చేయడం రాష్ట్ర ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని ఏబీవీపీ నాయకులు మండిపడ్డారు. ఏబీవీపీ నాయకులపై పోలీసుల దాడిని వ్యతిరేకిస్తూ గురువారం జడ్చర్లలో సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. వెంటనే జీవో 55ను రద్దు చేయాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడ్తామని హెచ్చరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ నరేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయికుమార్, నాయకులు నరేశ్, మారుతి పాల్గొన్నారు.

సువర్ణప్రాసనతో ఆరోగ్యం

నారాయణపేట, జనవరి 25 : విద్యార్థులకు సువర్ణప్రాసన వేయడం వల్ల జీర్ణశక్తి పెరుగుదల, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆస్తమా, అలర్జీ, వంశపారపర్యంగా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని యోగా గురువు సురేశ్ అన్నారు. గురువారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో గోవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో సువర్ణ ప్రాసన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి 15ఏండ్లలోపు పిల్లలకు ప్రతి పుష్యమి నక్షత్రం రోజున సువర్ణ ప్రాసన పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గోవనం ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, విశ్వనాథ్, రఘువీర్ యాదవ్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు

నవాబ్‌పేట, జనవరి 25 : మండలంలోని చౌడూర్ పెద్దచెరువు నుంచి తన వ్యవసాయ పొలానికి అక్రమంగా నీటిని తీసుకెళ్తున్న దిలీప్‌చంద్రపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ వెంకటయ్య తెలిపారు. చెరువులో నీటిని తీస్తే భూగర్భజలాలు అడుగంటి పోతాయనే ఉద్దేశంతో నీటిని తీయకుండా తీర్మానం చేశామని తెలిపారు. కాగా, చెరువు పక్కనే ఉన్న దిలీప్‌చంద్ర వ్యవసాయ భూమికి చెరువులో మోటార్లు బిగించి నీటిని తరలించుకుపోవడం దారుణమన్నారు. వెంటనే నీటి చౌర్యం ఆపి, అతడిపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డీఈ సురేశ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

డయల్ యువర్ ఆర్ఎంకు 8 ఫిర్యాదులు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 25 : ఉమ్మడి జిల్లా పరిధిలో గురువారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాన్ని ఆర్ఎం శ్రీదేవి నిర్వహించారు. మహ్మదాబాద్, అమ్మాపూర్, భూత్పూర్, నవాబ్‌పేట్, దేవరకద్ర, నర్వ, కొల్లాపూర్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి 8 ఫిర్యాదులు అందాయని ఆర్ఎం తెలిపారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు

దామరగిద్ద, జనవరి 25 : మండలంలోని క్యాతన్‌పల్లి పాఠశాలలో పోలీసులు ఈవ్‌టీజింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై ఆరోన్ మాట్లాడుతూ బాలికలు, యువతులు, మహిళలను వేధిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అనురాధ, వసంత్‌కుమార్, కృష్ణ, అరుణ, హేమ, నరేశ్, పీఈటీ కతలప్ప పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం

పాలమూరు, జనవరి 25 : జిల్లా కేంద్రం సమీపంలోని జయప్రకాశ్ నారాయణ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ లిమిటెడ్ వారు కేరీర్ కౌన్సెలింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన ట్రైనర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజీవన్‌కుమార్, కంపెనీ ప్రతినిధి శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవాబ్‌పేట/ధన్వాడ, జనవరి 25 : మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. 135 మంది బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి మందులు అందజేశారు. అదేవిధంగా ధన్వాడ మండలం మందిపల్లిలో ఓఎంఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి నవీన్‌చంద్ర, ఆర్‌బీఎస్‌కే వైద్యులు ప్రవీణ్‌కుమార్, అబీసున్నా బేగం, వైద్య సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

కమనీయం శ్రీనివాసుడి కల్యాణం

పాలమూరు/ఊట్కూర్, జనవరి 25 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఊట్కూర్ మండల కేంద్రంలో బనశంకరీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని నగలు, పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, రామకృష్ణ, ఈవో శ్రీనివాసరాజు కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీటీసీ హన్మంతు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జాంగిర్‌పీర్ల ఉర్సు

మూసాపేట(అడ్డాకుల), జనవరి 25 : మండలంలోని పెద్దమునగల్‌చేడ్ గ్రామంలో ఉన్న జాంగిర్‌పీర్ల దర్గా ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం దర్గాలో మత పెద్దల సమక్ష్యంలో ఉర్సు, సిరాక్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి నిర్వాహకులు ఉన్నారు.

వివరాలు తెలపాలి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 25 : క్రీడాసంఘాల వివరాలు తెలియజేయాలని జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని క్రీడా సంఘాలు తమ వివరాలను, గుర్తింపు పొందిన ధ్రువపత్రాలతోపాటు అధ్యక్ష, కార్యదర్శులు పేర్లు, వారి ఫోన్‌నెంబర్లు, దినపత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్స్ జిల్లా క్రీడా శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. వివరాలను ఈ నెల 29లోగా అందజేయాలని తెలిపారు.

దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 25 : పురపాలిక పరిధిలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలపై దృష్టి సారించాలని టౌన్ ప్లానింగ్ ఆర్‌డీ నర్సింహారెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. గురువారం టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి హౌసింగ్‌బోర్డు కాలనీలో పర్యటించారు. ఇంటి అనుమతులు పొందిన తరువాత పర్యవేక్షణ పక్కగా ఉండాలని, నిబంధలన మేరకు ఇంటి నిర్మాణం చేపడుతున్నది, లేనిది గమనించాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ జోత్స్నాదేవి, టీపీవో లక్ష్మీపతి ఉన్నారు.

అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలి

భూత్పూర్, జనవరి 25 : గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంబంధించి వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని డీపీవో వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాల నిమిత్తం చేయాల్సిన పనులు, వివిధ శాఖలకు సంబంధించి బడ్జెట్ ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. ఈ నెల 27లోగా నివేదికను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్ని, ఎంపీవో విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

జడ్చర్ల టౌన్, జనవరి 25 : జడ్చర్ల మున్సిపాలిటీలోని వార్డుల్లో సమస్యలు, అభివృద్ధి పనుల విషయంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. గురువారం కావేరమ్మపేట మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సభ దృష్టికి తెచ్చారు. వీధి లైట్లు, తాగునీటి విషయంలో అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కమిషనర్ మహమూద్‌షేక్‌కు తెలిపారు. పట్టణంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన వెంచర్లపై దృష్టిసారించాలని, ప్రభుత్వ స్థలాల్ల